
WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 177 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 19 జూన్ 2025 | వెల : 2-00

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత



- ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు.
- కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు.
- ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు
- తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు
- ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు.

స్వర్ణసాగరం కోట/వాకాడు

ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు. ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ వీరి దూకుడుకు కళ్లెం వేయలేని - మిగతా3లో



### ఫాస్టాగ్ వార్షిక పాస్..
## ఇదో గేమ్ ఛేంజర్

- పవన్ కల్యాణ్ ట్వీట్
- ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుంది
- ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం

### హెచ్చీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో
# వేగం పెంచండి

- పంట ఉత్పత్తుల్ని వాణిజ్య కోణంలోనే చూడాలి
- రైతులకు ఇబ్బంది కలగకుండా పంట ఉత్పత్తుల కొనుగోలు జరగాలి
- పంట వివరాలు, పర్యవేక్షణకు సాంకేతికత వినియోగించండి
- ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాలి
- ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి
- మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరలపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశాలు



స్వర్ణసాగరం అమరావతి

పొగాకు, మామిడి తదితర పంట ఉత్పత్తులకు సంబంధించి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పంట ఉత్పత్తులను వాణిజ్య కోణంలోనే చూడాలని, వీలైనంత మెరుగైన ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో మామిడి, పొగాకు, కోకో పంటల మద్దతు ధరతో పాటు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ ఏడాది హెచ్చీ బర్లీ పొగాకు 80 మిలియన్ కేజీల మేర ఉత్పత్తి వచ్చిందని సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ 27 మిలియన్ కేజీల మేర విక్రయాలు జరిగినట్టు అధికారులు తెలిపారు. మిగిలిన 53 మిలియన్ కేజీల హెచ్చీ బర్లీ పొగాకును త్వరగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో 33 మిలియన్ కేజీల పొగాకును 24 కంపెనీల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్టు అధికారులు వివరించారు. మరో 20 మిలియన్ కేజీల మేర పొగాకును - మిగతా3లో



## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి

- కేంద్రమంత్రిని కోరిన లోకేశ్
- " రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక.
- న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది.




## ఇకపై హిందీ తప్పనిసరి కాదు

- ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు
- ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ
- మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు

### 'ఏపీలో అభివృద్ధి,
# సంక్షేమం ఏదీ లేదు



- కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోంది
- చంద్రబాబూ.. నాగమల్లేశ్వరరావు భార్యా, కూతురికి ఏం సమాధానం చెబుతారు?
- దారుణమైన పరిస్థితులు ఉన్నాయి అనడానికి ఆంక్షలే నిదర్శనం
- తమకు అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు
- కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు.

స్వర్ణసాగరం పల్నాడు

రాష్ట్రంలో ఎలాంటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అనడానికి కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో పర్యటించిన ఆయన.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరావు ఘటనను ప్రస్తావించారు. అంతకు ముందు.. నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని - మిగతా3లో



## మీ ప్రమేయం లేదు.. ఇక మీదట ఉండబోదు కూడా!

- పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు
- భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు
- కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి.



## ఇరాన్‌లోని 1100 లక్ష్యాలను ధ్వంసం చేశాం

- ఇజ్రాయెల్ బలగాల ప్రకటన
- అణు ముప్పును తాము ఒక వ్యూహం ప్రకారం అణచివేస్తున్నాం
- 'మేం ఒక పద్ధతి ప్రకారం ఇరాన్‌లోని అణుముప్పును నాశనం చేస్తున్నాం
- మా దాడులు వారి నష్టాన్ని గణనీయంగా పెంచుతున్నాయి

# మీ ప్రమేయం లేదు.. ఇక మీదట ఉండబోదు కూడా!

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ షాకిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ యుద్ధాన్ని తానే అడ్డుకున్నానని ట్రంప్ ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఇరు దేశాల ఉద్రిక్తతలు చల్లారడంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇక మీదట కూడా ఉండబోదని ట్రంప్‌నకు ప్రధాని మోదీ స్పష్టం చేశారు. జీ-7 సదస్సు వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత ప్రధాని మోదీ భేటీ జరగాల్సి ఉంది. అయితే పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో తన పర్యటనను కుదించుకుని ట్రంప్ వెళ్లిపోయారు. ఈ తరుణంలో ఇరు దేశాల అధినేతలు ఫోన్ ద్వారా అరగంట మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి.. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వివరాలను మోదీ ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలోనే..

మోదీ ట్రంప్‌తో మాట్లాడుతూ.. పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరగలేదు. భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశంపైనా చర్చలు కూడా జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్‌పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి. పాక్ అభ్యర్థన మేరకే 'ఆపరేషన్ సిందూర్'ను నిలిపివేశాం. ఇప్పుడు, ఎప్పుడూ.. భారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోదనే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు



ట్రంప్‌నకు మోదీ స్పష్టంగా చెప్పారు. ఈ విషయంపై భారత్‌లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం ఉందని అన్నారాయన. దీనికి ట్రంప్ ఉగ్రవాదంపై భారత్ జరిపే పోరునకు అమెరికా మద్ధతు ఉంటుందని తెలిపారు. ట్రంప్-మోదీ మధ్య ఫోన్ కాల్ సంభాషణ సారాంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వివరించారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఫోన్ కాల్ ద్వారా ట్రంప్ మోదీకి సంతాపం తెలియజేశారని, ఆ తర్వాత ఇద్దరూ మాట్లాడుకోవడం ఇదేనని మిస్రీ తెలిపారు. అయితే కెనడా పర్యటన ముగిచుకుని వెళ్లే క్రమంలో అమెరికాకు రావాలంటూ ట్రంప్ మోదీని ఆహ్వానించగా.. షెడ్యూల్ ప్రకారం తాను రాలేనని మోదీ తెలిపినట్లు సమాచారం. భారత్‌లో జరిగే క్వాడ్ తదుపరి సమావేశం కోసం ట్రంప్‌ను మోదీ ఆహ్వానించారు. దీన్ని అంగీకరించిన అమెరికా అధ్యక్షుడు.. భారత్‌లో పర్యటించేందుకు ఉత్సుకతతో ఉన్నానని తెలిపారు ఇదిలా ఉంటే.. భారత్-పాక్ మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు ట్రంప్ ప్రకటించుకోవడం భారత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ట్రంప్ ప్రకటనపై స్పష్ట త ఇవ్వాలని ప్రతిపక్షాలు సైతం డిమాండ్ చేశాయి కూడా.

## ప్రమాదానికి మూడు నెలల క్రితమే కొత్త ఇంజిన్..
# రూ.4 వేల కోట్లకుపైగా బీమా..!

అహ్మదాబాద్‌లో గతవారం జరిగిన ఘోర విమాన ప్రమాద దర్యాప్తులో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఏఐ 171 కుడివైపున ఉన్న ఇంజిన్‌ను మూడు నెలల క్రితమే ఓవర్ హాలింగ్ సమయంలో అమర్చినట్లు అధికారులు గుర్తించారు. . సుమారు 12 సంవత్సరాలుగా వినియోగంలో ఉన్న ఈ బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి చివరిసారిగా జూన్ 2023లో నిర్వహణ పనులు చేపట్టారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 2025లో నిర్వహించాల్సి ఉంది. ప్రమాదానికి గురైన విమానానికి సంబంధించిన బీమా వివరాలు చర్చనీయాంశంగా మారాయి. ఈ ప్రమాదం కారణంగా దేశ చరిత్రలోనే అతిపెద్ద విమాన బీమా క్లెయిమ్ నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. ప్రమాదానికి గురైన ఈ బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానానికి సంబంధించి ఎయిర్ ఇండియా సంస్థ బీమా కవరేజీని ఇంజిన్ మార్పిడికి ముందే రూ.750 కోట్ల నుంచి రూ.850 కోట్లకు పెంచింది. ఈ ప్రమాదానికి సంబంధించి ప్రభుత్వ రంగ నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ దిగ్గజం జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (జీఐసీ) మొత్తం క్లెయిమ్‌లు సుమారు 475 మిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. భారత కరెన్సీ ప్రకారం రూ.4,000 కోట్లకు పైమాటే.



ఈ మొత్తంలో విమానం నష్టానికి గానూ 125 మిలియన్ డాలర్లు కాగా, ప్రయాణికుల కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, థర్డ్ పార్టీ నష్టాలు, ఇతర వ్యక్తులకు జరిగిన నష్టాలు, ట్రావెల్ పాలసీల కింద మరో 350 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత..

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితులు కనిపిస్తున్నాయి. తిరుపతిజిల్లా కొట, వాకాడు చిట్టమూరు మండలాల్లో దాదాపు 10కి పైగా ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో ప్రధానంగా కోట , విద్యానగర్‌లోని కొన్ని పాఠశాలలు బ్రాండ్ ఇమేజ్ పేరుతో విద్యార్థుల నుంచి వేలకువేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్నాయి. కానీ మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏంపట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి. ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. వేలాధి రూపాయలు వ్యాన్ ఫీజుల రూపం లో వసూళ్లు చేస్తూ బస్సు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు. ఈతంతు ఈ మూడు మండలాల్లోని 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. రకరకాల పరీక్షల పేరుతో 1వ తరగతి విద్యార్థులను కూడా ఫీజు కట్టనిదే హాల్ టిక్కెట్‌లు ఇవ్వమని చెప్పి బలవంతం పెడుతున్నారు. ఇక ఏడాది చివరి ధశలో ఈ పాఠశాలలు విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని పెట్టే టార్చర్ అంతాఇంతా కాదు. ఫీజులు ఇవ్వనిదే హాల్ టిక్కెట్లు ఇచ్చేదేలేదని తెగేసి చెబుతున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దాల్సిన ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు వారితో చేతులు కలిపి మౌనం వహివచడం గమనార్హం. అదేవిధంగా విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహ ధారుఢ్యం పెరుగుతుం దని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచె విన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ? పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు పాఠశాల లు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి. ఓవైపు యథేచ్చగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి. అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకో వాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి. ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాల లకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్‌లు కూడా ఉండటం లేదు.ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి.చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తల్లిదండ్రులను ఆకర్షిం చేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నా రు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే?ఆ క్యాంపస్ కు అను గుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపి యాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్‌నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు.ఒక్కో క్యాంపస్‌లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరేంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి.ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని? యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయి. కోట, వాకాడు చిట్టమూరు మండలాల్లో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవే టు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి.

## ఆర్థిక వ్యవస్థకు విఘాతం



**ఢిల్లీ:** నకిలీ కరెన్సీ నోట్ల రాకెట్‌లో అరెస్టైన విదేశీయుడికి సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. అతడు పాల్పడిన చర్యలను ఆర్థిక వ్యవస్థకు విఘాతంగా పేర్కొంది. ఇలాంటి వ్యక్తికి బెయిల్ మంజూరు చేయడం మంచిది కాదని వ్యాఖ్యానించింది. బల్గేరియాకు చెందిన రుస్లన్ పెట్రోవ్ మెతోదివ్ మనదేశంలో నకిలీ కరెన్సీ నోట్లను ముద్రించేవాడు. ఈ రాకెట్ వెలుగులోకి రావడంతో 2023లో ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.8 లక్షల విలువ గల రూ.500 నకిలీ నోట్లు, వాటిని తయారు చేసే పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ నిందితుడు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేయగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో రుస్లన్ పెట్రోవ్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా న్యాయస్థానం విచారణ చేపట్టింది.

**కిడ్నాప్ కేసులో ఏడీజీపీ అరెస్టు.. సుప్రీంకోర్టు సీరియస్**

"ఇలాంటి చర్యలు ఆర్థిక వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయి అనడంలో అతిశయోక్తి లేదు. రూ.8 లక్షల నకిలీ డబ్బుతో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యక్తిపై నేరారోపణలు చాలా బలంగా ఉన్నాయి. నేరం రుజువై దోషిగా తేలితే దీర్ఘకాలిక శిక్ష విధించే అవకాశం ఉంది. ఇలాంటి నేరానికి పాల్పడిన వ్యక్తికి బెయిల్ మంజూరు చేస్తే.. అతడు పరారయ్యే అవకాశం లేకపోలేదు. అతడి అభ్యర్థనను మన్నించడం ఆమోదయోగ్యం కాదు" అని సుప్రీం కోర్టు పేర్కొంది.

## 'ఇకపై హిందీ తప్పనిసరి కాదు'




**ముంబై:** మహారాష్ట్ర పాఠశాలల్లో హిందీని తప్పనిసరి బోధన నుంచి ఉపసంహరించారు. మరాఠీ, ఇంగ్లీష్ తర్వాత మూడవ భాషగా హిందీని పరిగణిస్తూ, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు హిందీని మూడవ భాషగా తప్పనిసరిగా బోధించడాన్ని రద్దు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ నూతన నోటిఫికేషన్ జారీ చేసింది. ఒక తరగతిలో 20కి మించిన విద్యార్థులు హిందీకి బదులుగా మరొక భాష నేర్చుకోవాలనుకుంటే, సంబంధిత ఉపాధ్యాయుణ్ణి అందుబాటులో ఉంచనున్నారు. రాష్ట్ర పాఠశాల విద్యా ప్రణాళిక- 2024 ప్రకారం మరాఠీ, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఒకటి నుండి ఐదు తరగతులకు హిందీ ఇకపై మూడవ భాషగా ఉంటుంది. అయితే ఈ విద్యార్థులు హిందీకి బదులుగా ఇతర భారతీయ భాషలలో ఒకదాన్ని మూడవ భాషగా నేర్చుకోవాలనుకుంటే వారికి అందుకు అనుమతి కల్పిస్తారు. మహారాష్ట్ర పాఠశాలల్లో త్రిభాషా సూత్రం అమలు చేస్తున్నారు. అన్ని పాఠశాలల్లోనూ మరాఠీ భాషను తప్పనిసరి చేశారు.

## 11 ఏళ్ల నాటి కేసులో.. ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు జైలు శిక్ష

**జైపూర్:** సుమారు 11 ఏళ్ల నాటి కేసులో ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సహా 9 మంది దోషులకు కోర్టు ఏడాది జైలు శిక్ష విధించింది. అయితే వారందరికీ బెయిల్ మంజూరు చేసింది. ఈ తీర్పును హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నెల గడువు ఇచ్చింది. 2014 ఆగస్టు 13న జైపూర్‌లోని రాజస్థాన్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం బయట జేఎల్‌ఎన్ మార్గాన్ని సుమారు 20 నిమిషాలపాటు నిరసనకారులు దిగ్బంధించారు. ఈ నిరసన సందర్భంగా చట్టవిరుద్ధంగా సమావేశమై ప్రజా రహదారిని అడ్డుకున్నందుకు పోలీసులు కేసు నమోదు చేశారు. 2016 ఆగస్ట్ 11న ఛార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. కాగా, ఈ కేసుపై 11 ఏళ్లుగా కోర్టులో విచారణ కొనసాగింది. జైపూర్ జిల్లా కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సహా తొమ్మిది మంది వ్యక్తులను దోషులుగా నిర్ధారించింది. ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించింది. వారందరికీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ తీర్పు, శిక్ష నిలిపివేతపై హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు నెల సమయం ఇచ్చింది. మరోవైపు జైలు శిక్ష పడిన 9 మందిలో లద్నన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ముఖేష్ భాకర్, షాపురాకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మనీష్ యాదవ్, జోత్వారా అసెంబ్లీ స్థానానికి చెందిన మాజీ కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ చౌదరి ఉన్నారు. అయితే దోషిగా నిర్ధారించిన ఇద్దరు కాంగ్రెస్ నేతల అసెంబ్లీ సభ్యత్వంపై ఎలాంటి ప్రభావం ఉండదు. ప్రస్తుత చట్టం ప్రకారం జైలు శిక్ష రెండేళ్లకు మించితేనే ఎంపీ, ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దవుతుంది.

## ట్రంప్- మోదీ సంభాషణ..కాంగ్రెస్ అబద్ధాలు బట్టబయలు: భాజపా

**ఢిల్లీ:** భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనను కాంగ్రెస్ తప్పుబట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ ప్రకటనపై స్పష్టతనివ్వాలని అటు ప్రతిపక్షాలు ఎన్నిసార్లు డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయంపై తొలిసారి స్పందిస్తూ.. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ట్రంప్‌నకు తేల్చిచెప్పారు. ప్రధాని ప్రకటనతో ఇన్ని రోజులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలు పటాపంచలయ్యాయని భాజపా నేత అమిత్ మాలవీయ పేర్కొన్నారు. ఒప్పందం విషయంలో మూడో వ్యక్తి మధ్యవర్తిత్వం అవసరం లేదని మోదీ చెప్పిన మాటలను కాంగ్రెస్, దాని మద్దతుదారులు జీర్ణించుకోలేకపోతున్నారని అమిత్ మాలవీయ అన్నారు. ఇంతచేసినప్పటికీ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుబడితే..వారు పాక్ జట్టులో భాగమని స్పష్టమవుతుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో బలహీనమైన మూడో ప్రపంచ దేశంగా మిగిలిపోయిన భారత్.. ప్రధాని మోదీ పాలనలో వేగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కట్టుకథలు చెప్పేటప్పుడు భారత్, ఇక్కడి విదేశాంగ విధానంపై అసత్య ఆరోపణలను ఆపాలని మాలవీయ హితవు పలికారు. భారత్-పాక్ మధ్య ఒప్పందం విషయంలో అమెరికా ప్రమేయం లేదని ప్రధాని మోదీ తేల్చిచెప్పారని కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని అగ్రరాజ్య అధ్యక్షుడికి స్పష్టంగా చెప్పినట్లు తెలిపారు. ప్రధాని ప్రకటనపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ ..విదేశీ పర్యటనలు ముగించుకొని భారత్‌కు వచ్చిన వెంటనే ప్రధాని అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ చేపట్టిన చర్యలు, నేడు ట్రంప్‌తో జరిగిన టెలిఫోన్ చర్చల్లో ఏమి జరిగిందనే విషయాలను ఇక్కడి ప్రతిపక్ష నేతలకు వివరించాలని అన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం కాల్పుల విరమణ ఒప్పందంపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన చేయడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించింది. కాల్పుల విరమణ నిర్ణయం తీసుకోవడానికి భారత్‌కు పాక్ నుంచి ఏమి ప్రయోజనం వచ్చిందని ప్రశ్నించారు. కాల్పుల ఒప్పందంపై పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లల్లో వేగం పెంచండి

-మొదటిపేజీ తరువాయి

ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలుకు ఏర్పాట్లు చేసినట్టు సీఎంకు అధికారులు తెలిపారు. బాపట్ల -3, గుంటూరు2, పలనాడు -1, ప్రకాశం - 1 కొనుగోలు కేంద్రాలు ద్వారా పొగాకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని.. వీటి ద్వారా రేపటి నుంచే కొనుగోళ్లు ముమ్మరం చేస్తామని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కొనుగోళ్ల కేంద్రాల వివరాలను, సంబంధిత సమాచారాన్ని ప్రతీ పొగాకు రైతుకు అందివ్వాలని సీఎం ఆదేశించారు.

**ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలు అమలు చేయండి**

పామ్ ఆయిల్ పై సుంకం తగ్గింపు, మ్యాంగో పల్ప్ పై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించే అంశంపై ఇప్పటికే కేంద్రంతో మాట్లాడానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై అధికారులు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మామిడి పంటకు సంబంధించి పంట ప్రణాళికపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. పండించిన పంటకు సరైన ధర దక్కాలంటే.. ఆ పంటకు మార్కెట్టులో ఎలాంటి డిమాండ్ ఉందనే సమాచారం రైతులకు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మామిడికి ఒక్కో కిలోకు రూ.4 చొప్పున అదనంగా మద్దతు ధర ఇస్తున్నామని.. ప్రాసెసింగ్ యూనిట్లు రూ.8కి తగ్గకుండా కొనుగోలు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. రైతులకు నష్టం రాకుండా ప్రభుత్వం ఆదుకుంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఏడాదిలో కోకో 12 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి వచ్చిందని అధికారులు సీఎంకు వివరించారు. ఇప్పటికే 10 వేల మెట్రిక్ టన్నుల మేర విక్రయం కూడా జరిగినట్టు తెలిపారు. ప్రతీ రోజూ 80 నుంచి 100 మెట్రిక్ టన్నుల మేర కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. జూలై మొదటి వారానికి మిగిలిన ఉత్పత్తిని కూడా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పండ్లకు సంబంధించిన ప్రాసెసింగ్ యూనిట్లను మరిన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అంతర్జాతీయ మార్కెట్ కు అవసరమైనట్టుగా ఎగుమతులు పెంచేందుకు అత్యుత్తమ గ్రేడింగ్ విధానాలను అమలు చేయాల్సిందిగా సీఎం సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షలో పాల్గొన్నారు.



# 'ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు

-మొదటిపేజీ తరువాయి

ఆవిష్కరించి.. ఆ కుటుంబాన్ని పరామర్శించి.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

'ఏపీలో అభివృద్ధి, సంక్షేమం ఏదీ లేదు. కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం? మాత్రమే నడుస్తోంది. దారుణమైన పరిస్థితులు ఉన్నాయి అనడానికి ఆంక్షలే నిదర్శనం. తమకు అనుకూలమైన పోలీసులను ఎన్నికల ఫలితాల వేళ నియమించుకున్నారు. కూటమిని గెలిపించుకునేందుకు అన్యాయాలు చేశారు. ఈ విషయం ఈ ప్రాంతం వారందరికీ తెలుసు. నాగమల్లేశ్వరరావు రెంటపాళ్ల ఉపసర్పంచ్. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున టీడీపీ, జనసేన నేతల తప్పుడు ఆరోపణలతో నాగమల్లేశ్వరరావును పీఎస్‌కు తీసుకెళ్లారు. అక్కడ ఘోరంగా అవమానించారు. టీడీపీకి అనుకూల ఫలితాలు రావడంతో నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేశారు. ఊరు విడిచిపోవాలని ఆయన్ని వేధించారు. లేకుంటే రౌడీ షీట్ తెరుస్తామని సీఐ ఏకంగా బెదిరించారు.

జూన్ ఐదో తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును విడిచిపెట్టారు. ఆయన సరాసరి గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రికి ఫోన్ చేసి పోలీసులు బెదిరించిన తీరును నాగమల్లేశ్వరరావు వివరించారు. పోలీసుల తీరుతోనే నాగమల్లేశ్వరావు ఆత్మహత్యయత్నం చేశారు. తనకొడుకును కాపాడుకునేందుకు వెంకటేశ్వర్లు తీవ్రంగా యత్నించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వాళ్లపై చర్యలు తీసుకోలేదు. వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై చంద్రబాబు ఎలాంటి చర్యలు తీసుకున్నారు?. నాగమల్లేశ్వరరావుకు భార్య, కూతురు ఉన్నారు. చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు?. ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే నియోజక వర్గంలో లక్ష్మీనారాయణ అనే పార్టీ కార్యకర్తపైనా పోలీసులు వేధింపులకు పాల్పడ్డారని, అది భరించలేక ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని జగన్ ప్రస్తావించారు.

**కమ్మవాళ్లు మా పార్టీలో ఉంటే నీకేంటి?**

పల్నాడు: ఏపీలో కొందరు పోలీసులు కుల ఉన్మాదంతో పనిచేస్తున్నారని.. కమ్మవాళ్లు కేవలం చంద్రబాబుకి ఊడిగం చేయడానికే పుట్టారా? అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇక్కడి డీఎస్పీ హనుమంతరావు కుల ఉన్మాది. కమ్మ పుట్టుక ఎందుకు పుట్టావంటూ లక్ష్మీనారాయణ అనే కార్యకర్తను ఆయన అవమానించారు. అది భరించలేక సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. సీఎం, ఆయన కుమారుడు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో ఆ వీడియోలో చెప్పాడు. లక్ష్మీనారాయణ ప్రస్తుతం చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. చంద్రబాబూ.. మీకు ఊడిగం చేయడానికే కమ్మవారు పుట్టారా?. వెంకటేశ్వరరావు, ఆయన కుమారుడు నాగమల్లేశ్వరరావు, గుత్తా లక్ష్మీనారాయణ.. ఈ ముగ్గురి విషయంలో.. నేను చంద్రబాబును ఒకటే అడుగుతున్నాను. మా పార్టీలో కమ్మ వాళ్లు ఉండొద్దా? మీ పార్టీ కేవలం వారికేనా? అని వైఎస్ జగన్ నిలదీశారు.

**ఏం పాపం చేశారని..**

వైఎస్సార్‌సీపీలోని కమ్మ సామాజిక వర్గ నేతలను చంద్రబాబు టార్గెట్ చేసి వేధిస్తున్నారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే, వెంటాడి వెంటాడి వేధిస్తున్నారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. జైలుకు పంపిస్తున్నారు. ఏం పాపం చేశాడని నాగమల్లేశ్వరరావును పొట్టన పెట్టుకున్నాడు. ఏం పాపం చేశాడని లక్ష్మీనారాయణ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునేలా చేశారు. చంద్రబాబుకి ఊడిగం చేయడానికి సిద్ధంగా లేడనే దేవినేని అవినాష్‌ను వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని వల్లభనేని వంశీని జైల్లో పెట్టి వేధిస్తున్నారు. చంద్రబాబు శాడిజానికి వల్లభనేని వంశీ బాధపడుతున్నాడు.

కొడాలి నాని ఏం పాపం చేశాడని కేసు పెట్టారు. ఏంపాపం చేశాడని.. మా పార్టీ నేత తలశిల రఘురాంపై 3 కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని అబ్బయ్య చౌదరిని వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని దగ్గుబాటి సురేష్ వైజాగ్ ల్యాండ్ క్యాన్సిల్ చేశారు. ఏం పాపం చేశాడని నంబూరు శంకరరావును వేధిస్తున్నారు. నా పక్కనే అన్నాబత్తుని శివకుమార్. తెనాలి మాజీ ఎమ్మెల్యే ఉన్నాడు. ఆయననూ వేధిస్తున్నారు. ఏం పాపం చేసిందని.. మంగళగిరికి చెందిన రాజ్‌కుమార్-కృష్ణవేణిలను వేధించారు. రాజ్‌కుమార్‌ను మోకాళ్ల మీద రోడ్డు మీద కూర్చోబెట్టారు. మహిళ అని చూడకుండా కృష్ణవేణిని వేధించారు. ఏం పాపం చేశాడని.. ఇంటూరి రవిపై 19 కేసులు పెట్టి వేధించారు. ఏం పాపం చేశాడని.. ఏం పాపం చేశాడని.. బ్రహ్మనాయుడిని వేధిస్తున్నారు. ఏం పాపం చేశాడని.. పోసానిపై 9 కేసులు పెట్టి వేధించారు. చంద్రబాబును ఎవరైనా కమ్మ వారు వ్యతిరేకిస్తే, వీరు ప్రవర్తిస్తున్న తీరు రాక్షసులకన్నా దారుణం.

**సినిమా చూపిస్తాం**

వైఎస్సార్‌సీపీ కమ్మ నేతలను వేధించే కుట్రలో ఎల్లో మీడియా మీడియా భాగమైంది. చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఒక ముఠా. రాష్ట్రాన్ని దోచుకోవడం. అదే మీ పని. గజదొంగలుగా దోచుకుంటున్నారు. అందుకే మిమ్మల్ని వ్యతిరేకిస్తున్న వారిని అణిచి వేస్తున్నారు. పోలీసులూ.. చంద్రబాబు పాపంలో భాగం కావొద్దు.ఒక విషయం గుర్తుంచుకొండి. కొందరు పోలీసు అధికారులకు చెబుతున్నాను. చంద్రబాబు ఎల్లకాలం ఉండడు. ఇప్పటికే ఏడాది గడిచింది. నాలుగేళ్ల తర్వాత మా ప్రభుత్వం వస్తుంది. అప్పుడు మీకు సినిమా చూపిస్తాం. ఇప్పుడు తప్పు చేస్తున్న వారందరినీ బోను ఎక్కిస్తాం. చంద్రబాబు పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు. అందరూ మోసపోయారు. వెన్నుపోటుకు గురయ్యారు. ప్రతి ఒక్కరూ బాధ పడుతున్నారు. ఇది ఎల్లకాలం సాగదు. ప్రజలు, దేవుడు తప్పకుండా మొట్టికాయలు వేస్తారు" అని వైఎస్ జగన్ రెంటపాళ్ల వేదికగా వ్యాఖ్యలు చేశారు.



# లిక్కర్ లెక్క తేలుతోందా..

**తిరుపతి :** ఏపీ లిక్కర్ కేసులో ఏం జరుగుతోంది? ఇప్పటివరకు అధికారులపై దృష్టి పెట్టిన సిట్.. ఇప్పుడు నేతలపై గురిపెట్టారా? ఈ క్రమంలో చెవిరెడ్డిని అరెస్టు చేశారా? రేపో మాపో వైసీపీ కీలక నేతలు అరెస్టు కానున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీ లిక్కర్ కేసు కేవలం అధికారుల మాత్రమే నడిపించారని నిన్నటివరకు వార్తలు వచ్చాయి. ఇప్పుడు కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టు కావడంతో ఆ పార్టీ నేతలు ఖంగుతిన్నారు. అసలు లిక్కర్ కేసుకు ఈయనకున్న లింకేంటని ప్రశ్నిస్తున్నారు. అసలు విషయం ఏంటంటే.. డిస్టిలరీలు, మద్యం సరఫరా కంపెనీల నుంచి తీసుకున్న నగదులో కొంత భాగాన్ని గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు చేరవేయడంలో చెవిరెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నట్లు సిట్ గుర్తించింది. ఈ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియ అన్నింటికి తానై వ్యవహరించారట ఆయన. ఏ క్షణమైనా సిట్ తనను అరెస్టు చేస్తుందని భావించిన ఆయన, శ్రీలంకకు పారిపోయేందుకు ప్లాన్ చేసుకున్నారు. చివరకు బెంగుళూరులో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డుకోవడం, ఆ విషయాన్ని ఏపీ పోలీసులకు తెలపడం, సిట్ టీమ్ బెంగుళూరు వెళ్లి చెవిరెడ్డిని అరెస్టు చేయడం వంటి పరిణామాలు వేగంగా జరిగిపోయాయి.. అంతకుముందు ఈ కేసులో కీలకంగా ఉన్న నేతలపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాకపోతే ఈ విషయం మూడో కంటికి తెలియకుండా జాగ్రత్తపడ్డారు దర్యాప్తు అధికారులు.వైసీపీ హయంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసులో రాజ్ కసిరెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. మద్యం డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి కలెక్ట్ చేసిన నగదును రాజ్ కసిరెడ్డి అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి చేరవేసేవారు. చెవిరెడ్డి చెప్పడంతో ఆయన సిబ్బంది హైదరాబాదు, బెంగళూరులోని పలు ప్రాంతాలకు వెళ్లి ఆ సొమ్మును తీసుకొచ్చేవారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు మొత్తం 250 నుంచి 300 కోట్ల వరకు చెవిరెడ్డి చేతికి చేరాయని సిట్ భావిస్తోంది. చెవిరెడ్డికి చేరిన సొమ్మును ఐదు జిల్లాల్లోని వైసీపీ అభ్యర్థులకు చేరవేశారు. ఆ నగదును వారు ఓటర్లకు పంపిణీ చేసి ప్రభావితం చేశారు. ఆ నగదు వ్యవహారాన్ని తరలించడం దాచడం చేసింది వెంకటేష్ నాయుడు అని' సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది.చెవిరెడ్డి సన్నిహితుడు వెంకటేష్ నాయుడు ఏ 34, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ 38, రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి ఏ 39 సహా మొత్తం ఆరుగురిని నిందితులుగా చేర్చింది సిట్. ఈ మేరకు కోర్టులో మంగళవారం మెమో దాఖలు చేశారు. ఏ 35 బాలాజీ యాదవ్ చెవిరెడ్డికి ప్రధానా అనుచరుడు. గతంలో అతడు తుడాలో పనిచేశాడు. ఏ 36 నవీన్ రెడ్డి చెవిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు. రాజ్ కసిరెడ్డి నుంచి సొమ్మును చెవిరెడ్డికి చేరవేయడంలో ఇతడికిలకంగా వ్యవహరించాడు. ఏ 37 గా ఉన్న హరీష్ చెవిరెడ్డి డ్రైవర్. నవీన్ తో పాటు వెళ్లి రాజ్ కసిరెడ్డి నుంచి నగదు తీసుకొచ్చాడు అని సిట్ అధికారులు తెలిపారు. చెవిరెడ్డి అరెస్టుతో ఈ కుంభకోణంలో అరెస్టయిన నిందితుల సంఖ్య తొమ్మిదికి చేరింది. రేపో మాపో మరో ఇద్దర్ని అరెస్టు చేస్తారనే ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇంతకీ ఆ ఇద్దరు నేతలు ఎవరనేది ఆసక్తికరంగా మారింది.

## ఫాస్టాగ్ వార్షిక పాస్.. ఇదో గేమ్ ఛేంజర్

**అమరావతి:** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ.3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుందన్నారు.

**వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లు తేనున్న కేంద్రం**

ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును డిప్యూటీ సీఎం కార్యాలయం రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించింది. (అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.)

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు సహకరించండి



**దిల్లీ:** దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరిక. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండి" అని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు.

## ఫోన్ ట్యాపింగ్.. ఆంధ్రా నేతలను వదల్లేదు

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఓఎస్డి ప్రభాకర్ రావును అదుపులోకి తీసుకున్నారు. పూర్తిస్థాయిలో విచారణ జరపగా ఏపీలో టిడిపి నేతల ఫోన్లను సైతం ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. విదేశాల నుంచి కొనుగోలు చేసిన ప్రత్యేక పరికరం ద్వారా వారి ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు సమాచారం.అప్పట్లో ఏపీలో జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండేవారు. తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండేవారు. వారిద్దరి ఉమ్మడి శత్రువు చంద్రబాబు. 2018లో తెలంగాణలో ఓడించేందుకు చంద్రబాబు ప్రయత్నించారని.. అందుకు రిటర్న్ గిఫ్ట్ తప్ప దని హెచ్చరించారు కేసీఆర్. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సహకారం అందించి మరింత దగ్గరయ్యారు. అప్పటినుంచి చంద్రబాబును రాజకీయంగా దెబ్బ కొట్టాలని భావించారు ఇద్దరు నేతలు. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడిందని.. చంద్రబాబుతో పాటు లోకేష్ ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తాజాగా విచారణలో మాజీ ఓఎస్డి వెల్లడించినట్లు తెలుస్తోంది. కేవలం జగన్మోహన్ రెడ్డికి రాజకీయ ప్రయోజనం చేకూర్చాలన్న ఉద్దేశంతో అప్పట్లో ఆ పనికి పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమాచారంఅయితే ఒక్క టీడీపీ నాయకులే కాదు. కెసిఆర్ కు వ్యతిరేకంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ప్రచారంలో ఉంది. విచారణలో కూడా ఇదే అంశాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. మాజీ ఓఎస్డి వాంగ్మూలంతో మాజీ సీఎం కేసీఆర్ చుట్టూ వుచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే తెలంగాణలో ఫోన్ ట్యాపింగు ప్రకంపనలు ఏపీకి కూడా తాకాయి. మరి ఎటువైపునకు దారితీస్తాయో చూడాలి.


**నా ఫోన్ ట్యాప్ చేశారు**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఓ సంచలనం. గత సీఎం కేసీఆర్ ప్రతిపక్ష నేతలు, సినీ నటులుతోపాటు.. తనకు గిట్టని జడ్జీల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఏ1 గా ఉన్న ప్రభాకర్‌రావు ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చారు. ఏసీబీ విచారణ చేస్తోంది. ఈ క్రమంలో ఏపీ పీసీసీ చీఫ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ తనయ వైఎస్.షర్మిల బాంబు పేల్చారు.తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్త మలుపు తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన ఫోన్లు కూడా ట్యాప్ చేయబడినట్లు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాల వెనుక ఎస్ఐబీ మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావు బృందం ఉందని, ఈ విషయంలో గోప్యత కోసం కోడ్ భాషను ఉపయోగించినట్లు షర్మిల ఆరోపించారు. తాను ఎవరితో మాట్లాడుతున్నారన్న సమాచారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికప్పుడు చేరవేయబడినట్లు ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఫోన్ ట్యాపింగ్ కార్యకలాపాలను గుర్తించిన వైఎస్ షర్మిల, తన గోప్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత ఫోన్లను మార్చినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు బృందం, షర్మిల ఫోన్ సంభాషణలను అత్యంత గోప్యంగా ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ కార్యకలాపాలను కనుగొన్న షర్మిల, తన సంభాషణలు రహస్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విషయం ఆమె అనుచరుల ద్వారా ఒక పోలీసు అధికారి ద్వారా హెచ్చరికగా తెలిసినట్లు కూడా ఆమె పేర్కొన్నారు.ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి 2023 మధ్య జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కాలంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు, జర్నలిస్టులు, హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. ప్రభాకర్ రావు నేతృత్వంలోని స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) ఈ కార్యకలాపాలకు కేంద్రంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ప్రభాకర్ రావు, గతంలో అమెరికాకు వెళ్లిపోయి, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2025 జూన్ 9న హైదరాబాద్‌కు తిరిగి వచ్చి సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్) విచారణకు హాజరయ్యారు.సిట్ విచారణలో ప్రభాకర్ రావు రాజకీయ నిఘా కోసం ప్రత్యేకంగా ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టార్గెట్స్) విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు అంగీకరించినట్లు సమాచారం.

# కన్నప్పతో ఎంట్రీ... జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం!




మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా మంచు విష్ణు తన కుమారుడి వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తన కుమారుడు అవ్రామ్ కన్నప్ప మూవీతో అరంగేట్రం చేయడం సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తను సెట్‌లోకి రావడం, మాటలు చెప్పడం, ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటించడం నా జీవితంలో అత్యంత భావోద్వేగ క్షణాల్లో ఒకటని తెలిపారు. ఒక తండ్రిగా నేను ఒకప్పుడు కలలు కన్న అదే ఆకాశం కింద మన బిడ్డ ప్రకాశించడం చూస్తే అంతకు మించింది ఏదీ ఉండదు..ఇది కేవలం అరంగేట్రం కాదు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు ఇచ్చిన అదే ప్రేమ, ఆశీర్వాదాలతో మీరందరూ నా కుమారుడిపై కూడా చూపిస్తారని నేను ఆశిస్తున్నా.. అవ్రమ్ ప్రయాణం ప్రారంభం.. అది కన్నప్పతో మొదలు కావడం చాలా సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా.. కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా నటించారు. ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి అగ్రతారలు నటించారు. వీరితో పాటు అర్పిత్ రాంకా, బ్రహ్మానందం, సప్తగిరి, ముఖేష్ రిషి, మధుబాల, ఐశ్వర్య భాస్కరన్, బ్రహ్మాజీ, దేవరాజ్, రఘు బాబు, శివ బాలాజీ కీలక పాత్రల్లో మెప్పించారు. కాగా.. ఈ సినిమాను ఇటీవలే సూపర్ స్టార్ రజనీకాంత్ వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కొనియాడారు.




# 'హరిహర వీరమల్లు'కి పోటిగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

# కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



# వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండ్షియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

# సాధారణమైన భక్తులకు ప్రాధాన్యత కల్పించండి.. ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్





సాధారణ భక్తులకు క్యూ లైన్ లో సౌకర్యాలను తనిఖీ చేసిన ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్

కాణిపాకం, జూన్ 18 స్వర్ణసాగరం

కాణిపాకం స్వామివారి దర్శనానికి వచ్చే సాధారణమైన భక్తులకు సౌకర్యాలపై ఆరా తీసిన తిరుపతి దేవాదాయ శాఖ ఆర్ జె సి చంద్రశేఖర్ ఆజాద్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు భక్తులకు వసుతి మౌలిక సదుపాయాలపై పరిశీలించిన తిరుపతి దేవదాయ శాఖ ఆర్.జె.సి చంద్రశేఖర్ ఆజాద్ , దేవస్థానము ఈ.వో పెంచల కిషోర్ తో కలిసి శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా ఏర్పాట్లపై పరిశీలించడం జరిగింది, క్యూలైన్లు, లడ్డు పోటు, పడితరం స్టోర్, అన్నదానం, సీసీ కెమెరాలు రూమ్ నందు పరిశీలించడం జరిగింది, ఈ.వో కార్యాలయం మీటింగ్ హాలు నందు జిల్లాలోని వివిధ చిన్న దేవాలయాలు నుండి విచ్చేసిన ఈ.వో లు, అధికారులతో మౌలిక సదుపాయాలపై సమావేశం నిర్వహించి ఆలయాలకు విచ్చేయు భక్తులకు సౌకర్యాలపై వివిధ సూచనలు జారీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఏ.సీ చిట్టెమ్మ, ఏఈఓ లు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి, ప్రసాద్, ధనంజయ, సూపర్డెంట్లు, వివిధ దేవాలయల ఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కామాక్షి నగర్ లో నేత్రదానం.



విడవలూరు,జూన్ 18 స్వర్ణ సాగరం :

మండల కేంద్రంలోని కామాక్షి నగర్ కాలనీలో బుట్ల రమణమ్మ (80) మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందగా విడవలూరు మనసేవా సంస్థ వ్యవస్థాపకులు దేవళ్ళ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సహకారంతో మృతిరాలి నేత్రాలను నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్ కి దానం చేశారు.

# తిరుమల మిషన్ హెల్త్ సర్వీసు పై ఒకరోజు సెమినార్



కార్యక్రమాన్ని డాక్టర్ జయరాజ్ ప్రారంభించారు

ఐరాల , జూన్ 18 స్వర్ణ సాగరం

ఐరాల, రాణి పేట లోని తిరుమల మిషన్ హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో ఆక్యుపేషనల్ హెల్త్ ట్రస్ట్ డాక్టర్ జయరాజ్ ప్రారంభించారు. రాణి పేట దాని పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న వందలాది పారిశ్రామిక సంస్థల ఉద్యోగాలకు అందించే ఆక్యుపేషనల్ మెడికల్ ఆరోగ్యం పునరావాస సేవలలో అభివృద్ధి సవాలను చర్చించడానికి ఆక్యుపేషనల్ హెల్త్ సర్వీసెస్ పై ఒకరోజు సెమినార్ జరిగింది. తిరుమల మిషన్ హాస్పిటల్ నిర్వహించిన ఈ సెమినార్లు మురుగప్ప గ్రూప్ టాటా ఇంటర్నేషనల్ కోస్టల్, అల్ట్రా మెరైన్ ప్రెగ్నెంట్స్, స్టార్ ఇండియా వంటి వివిధ కంపెనీల 60 మందికి పైగా సీనియర్ అధికారులు వారి నిర్వాహకులు ప్రతినిధులు పాల్గొని ఆక్యుపేషనల్ హెల్త్ సేవలను అందించడం లో సమస్యలు సవాళ్ల పై అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవానికి తిరుమల మిషన్ హాస్పిటల్ సీఈవో ఆనంద్ రంగాచారి అధ్యక్షత వహించారు. ముందుగా ఆస్పత్రి సీనియర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాల్ హాజరైన వారిని సెమినార్కు స్వాగతించారు చివర్లో ఆసుపత్రి డైటీషియన్ దర్శిని కృతజ్ఞతలు తెలిపారు. నేత్రాలను ఐ టెక్నీషియన్ నాగేశ్వరరావు సేకరించినారు.

# స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కు విరాళం



ఏఈఓ రవీంద్రబాబు కి విరాళం అందజేస్తున్న దాత

కాణిపాకం, జూన్ 18 స్వర్ణ సాగరం

స్వామి వారి గో సంరక్షణ ట్రస్టుకు విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం 1,00,116 రూపాయలు, దాత పంచజయన్ , తిరుపతి వాస్తవ్యులు, ఆలయ అధికారులు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, కోదండపాణి, తదితరులు ఉన్నారు.

# గణనాధుని సేవలో ఏపీ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూతసాని బాలాజీ



కాణిపాకం ,జూన్ 18 స్వర్ణ సాగరం

గణనాధుని సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్. కాణి పాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ , స్వామి వారిని దర్శించు కున్నారు, ఆలయ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం చిత్రప టాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగస్తుల బదిలీలను పునః పరిశీలించాలి.



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన విడుదల చేసిన ఉద్యోగుల బదిలీలను పునః పరిశీలించాలని బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్ డానియేలు జోసెఫ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలనుండి ఒకే చోట పని చేస్తున్న ఉద్యోగస్తులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని అయితే ఆ బదిలీలు ఒకే మండలం కాకుండా ఇతర మండలాలకు బదిలీ చేస్తున్నాట్లు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు.అలా చేయడం వల్ల దాదాపు 100 కిలోమీటర్లు మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని మాకు వస్తున్న జీతాలుతో సాధ్య పడదని ఆవేదన వ్యక్తం చేశారు.అలా కాకుండా విడుదల చేసిన జీవో ను పునః పరిశీలించి ఒకే మండలంలో బదిలీలు జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

# “జయభారత్ హాస్పిటల్ కు 2 లక్షలు విరాళం”

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 18



బెజవాడ శ్రీకృష్ణా రెడ్డి వారి 89వ జన్మదిన సందర్భంగా వారి తల్లి తండ్రులు బెజవాడ రామచంద్ర రెడ్డి, బుజ్జమ్మ జ్ఞాపకార్థం జయభారత్ హాస్పిటల్ లో జరుగుతున్న ఉచిత కంటి ఆపరేషన్స్ పథకం కు రెండు లక్షల రూపాయలు విరాళం అందచేశారు.దీని ద్వారా పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్స్ చేయించాలని జయభారత్ హాస్పిటల్ చైర్మన్ పొన్నలూరు సీతారామి రెడ్డి కోరారు. ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ మొదట్లో శ్రీకృష్ణా రెడ్డి సహకారం తో వారి తండ్రి బెజవాడ రామచంద్ర రెడ్డి కంటి విభాగం ప్రాంభించమని తెలిపారు. అప్పటి నుంచి ఉచితంగా కంటి ఆపరేషన్స్ చేస్తున్నామని. ఇప్పటి వరుకు 25000 మంది కి ఆపరేషన్స్ చేశామని చెప్పారు. శ్రీకృష్ణా రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు అందచేసిన విరాళం తో 100మంది పేద వారికి కంటి ఆపరేషన్స్ చేస్తామని దీనిలో భాగంగా ఈ రోజు 10మందికి చేశామని ఈరోజు నుంచి ప్రతి రోజు 10మంది పేద వారికి ఉచితంగా ఆపరేషన్స్ చేస్తామని తెలిపారు. దాతలకు ధన్యవాదములు తెలిపారు.

# ఏజీ&పి గ్యాస్ పైప్ లైన్ లపై తవ్వకాలు నిషేధం

తవ్వకాలు జరిపేవారు సమాచారం ఇవ్వాలి

స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 18:




జిల్లాలో ఓజిలి జాతీయ రహదారి కూడలి వద్ద ఉన్న ఏజీ%పి పథం నుండి నాయుడుపేట, మేనకూరు ఇండస్ట్రియల్ ఏరియా, అత్తివరం, గూడూరు తదితర ప్రాంతాల్లో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నాయని, అవగాహన లేని వ్యక్తులు గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలు చేపడుతున్నారని దాని వల్ల గ్యాస్ లీక్ అయ్యి ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం జరుగుతుందని పత్రికా ముఖంగా, అనౌన్స్మెంట్ ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయని పరిశ్రమ యాజమాన్యం బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. పైపులైన్ పై జేసిబీలు, డిగ్గర్లతో ఇతర యంత్రాలతో తవ్వకాలు చేపట్టే ముందు ఏజీపి యాజమాన్యానికి ముందుగా సమాచారం తెలియజేయాలని హెచ్చరిస్తున్నారు. నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ని చెరువుగట్టు ప్రాంతంలో బుధవారం నాడు మున్సిపాలిటీ సిబ్బంది నీటి పైపులైన్ల కోసం సమాచారం తెలియజేయకుండా గ్యాస్ పైప్ లైన్ పై తవ్వకాలు జరిపి ఆస్తినష్టం కలిగించిన విషయంగా ఏజీపి యాజమాన్యం చర్యలు తీసుకోవడం జరిగిందని సూచించారు. దయచేసి గ్యాస్ పైపులైన్ల కు దగ్గరగా మర్మమత్తులు చేపట్టదలచినవారు ఏజిపి యాజమాన్యం టోల్ ఫ్రీ నెంబర్ 1800 2022 999 ,7200108123 కు ముందుగా సమాచారం అందించి శిక్షా స్మృతి చట్టాలకు లోబడి సహకరించాలని కోరుతున్నారు.

# అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం.

కనిగిరి స్వర్ణసాగరం జూన్ 18

అమిగోష్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సునీతారెడ్డి తెలిపారు.

బుధవారం అమిగోస్ ఫౌండేషన్ తరుపున కనిగిరి మానసిక వికాస కేంద్రం పాఠశాలకు ఇన్వెర్టర్ బాటరీ విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి మరియు పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యుత్ కోతలుతో సమస్యలు ఎదురుకొంటున్న తమకు ఉపయోగ కరణమైన ఇన్వెర్టర్ బ్యాటరీ బహూకరించినందుకు అమిగోస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అనంతరం అమిగోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానసిక వికాస కేంద్రంకి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగిస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పల నారాయణ గుప్తా,నూకతోటి అదినారాయణ,తిప్పులూరి శ్రీను,ములే తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాణిపాక స్వామిని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత అంబిక కృష్ణ

స్వామి వారి ప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు

కాణిపాకం జూన్ 18 స్వర్ణ సాగరం



కాణిపాక స్వామివారిని దర్శించుకున్న సినీ నిర్మాత అంబికా కృష్ణ. కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత మరియు మాజీ శాసనసభ్యులు అంబికా కృష్ణ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఈ టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి సహకారంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం

## తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన పద్మావతి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 18



సమిష్టి సహకారంతో తాను రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తానని నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ బి పద్మావతి పేర్కొన్నారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూరెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇటీవల రెవెన్యూ బదిలీలలో భాగంగా గూడూరు డివిజన్ నుంచి పద్మావతి తోటపల్లి గూడూరుకుబదిలీ అయినారు. గతంలో పలుచోట్ల తహసిల్దారుగా పనిచేయడంతో పాటు నెల్లూరు కలెక్టరేట్లో పని చేసిన అనుభవం కలదుతోటపల్లి గూడూరు లో పనిచేస్తున్న ఇన్చార్జి తహసిల్దార్ కృష్ణ ప్రసాద్ బదిలీ కావడంతో ఆస్థానంలో పద్మావతి బాధ్యతలు చేపట్టారుఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు సామరస్యంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో తనకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గురుకుల పాఠశాలలో చేరిన గిరిజన విద్యార్థులు



## యానాదీస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్ఫూర్తి

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 18

యానాదీస్ హెల్త్ అండ్ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యములో నెల్లూరు రూరల్ మండలం దొంతాలి గిరిజన కాలనీ నుండిఈగా శ్రీను, యాకసిరి భానుప్రకాష్ యాకసిరి సాగర్, మోపురు చందన నెల్లూరు నగరంలోని గురుకుల పాఠశాలలో,కొమరగిరి శృతి, కోవూరు పల్లవి, యటగిరి పద్మ, కోవూరు అశ్విత, మల్లికా శ్రీవల్లి వెంకటాచలం మండలం గొలగమూడి గురుకుల పాఠశాలలో చేర్చారు యానాదిస్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు నిరంతరం గిరిజన కాలనీలలో పర్యటిస్తూ గిరిజన విద్యార్థులను ఆయా పాఠశాలల్లో చేర్చడంతో పాటు వారి విద్యాభివృద్ధికి విశిష్ట కృషి చేస్తున్నారు. వీరి సేవలను గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు హర్షిస్తున్నారు

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం బొబ్బేపల్లి



తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 18

సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు మండలం లోనిపాపి రెడ్డిపాలెం పంచాయతీ హరిజన వాడ నందు పది మొక్కలను దత్తత తీసుకున్న జనసేన పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు వంగిపూడి జయసుధ

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం పెరుగుతున్న పొల్యూషన్ దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజులలో స్వచ్ఛమైన గాలిని కూడా కొనుక్కునే పరిస్థితులు ఏర్పడకుండా ముందస్తుగా ప్రతి ఒక్క కుటుంబం కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపుమేరకు తమ బిడ్డలతో పాటు నాలుగు మొక్కలను నాటి వాటిని సంరక్షించి రాబోయే రోజుల్లో స్వచ్ఛమైన గాలిని పీల్చుకునేందుకు ప్రతి ఒక్కరు కూడా చేయి చేయి కలిపి అడుగులు ముందుకు వేస్తారని మనస్ఫూర్తిగా కోరుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. లిఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకులు కొంతమంది పది మొక్కలకు తగ్గకుండా నాటడం వాటినే సంరక్షించి పెంచే బాధ్యతను తీసుకోవడం జరిగింది. వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పానగల్ గంగమ్మను దర్శించుకున్న కలగుంట భరత్ రెడ్డి

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ గంగమ్మ జాతర వైభవంగా జరిగినది. అమ్మవారికి కలవగుంట భరత్ రెడ్డి సారె ను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ నా చిన్నతనం నుండి అమ్మవారిని దర్శించుకుంటున్నానని ,పానగల్ ప్రజలు మరియు శ్రీకాళహస్తి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానారు. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, పగడాల లోకనాథం రాయల్, ఈశ్వర్ ,లోకేష్,బాలు,రవి, కృష్ణమూర్తి, పెంచలయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో దేశ అభివృద్ధి









## వికసిత భారతదేశపు అమృతకాలం సేవ, సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్

స్వర్ణ సాగరం ఓజిలి, జూన్ 18:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో దేశ అభివృద్ధి సంక్షేమ అమలవుతుందని ఓజిలి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓజిలి బిజెపి కార్యాలయంలో బుధవారం నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యాలయం ఎదురుగా బిజెపి నాయకులు మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తిరుపతి ఓ బి సి అధ్యక్షులు గోపి ఆచారి ని ఘనంగా శాలువాలతో సన్మానించి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పవన్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతికి ప్రధానమంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పేదలకు సేవ, అణగారిని వర్గాలకు గౌరవంలో భాగంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యో జన పథకం ద్వారా దేశంలో 81 కోట్లకు పైగా రాష్ట్రంలో 2.68 కోట్ల పైగా లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశంలో నాలుగు కోట్లకు పైగా, రాష్ట్రంలో 23.5 లక్షల ఇల్లు మంజూరు చేయబడ్డాయని తెలియజేశారు. దేశంలో 15 కోట్లకు పైగా రాష్ట్రంలో 39.84 లక్షల పైగా గ్రామీణ గృహాలకు హర్ ఘర్ జల్ యోజన పథకం ద్వారా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం ద్వారా దేశంలో 51 పైగా రాష్ట్రంలో 3.1 కోటకుపైగా ప్రజలకు భీమా సౌకర్యం కల్పించారన్నారు. పీఎం స్వనిధి యోజన పథకం ద్వారా దేశంలో 68 లక్షల పైగా రాష్ట్రంలో 3.84 లక్షల పైగా వీధి వ్యాపారులకు హామీ రహిత రుణాలను మంజూరు చేసామన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా దేశంలో ఒకటి పాయింట్ 75 లక్షల కోట్ల రూపాయలకు పైగా, రాష్ట్రంలో 6, 047 కోట్లకు పైగా బీమా క్లైములు చెల్లింపు జరిగిందని చెప్పారు. అలాగే నారీ శక్తి మరింత ప్రోత్సాహం, భారతదేశంలోని యువశక్తి కి ప్రోత్సాహం, మధ్యతరగతి వారికి జీవితాన్ని సులభతరం చేయడం, అందరికీ అందుబాటులో ఆరోగ్య సంరక్షణ, దేశమే ప్రథమం జాతీయ భద్రత ముఖ్యం, భారతదేశము ప్రపంచ ఆర్థిక రంగంలో సూపర్ పవర్, వ్యాపారాలు సులభతరం, మౌలిక సదుపాయాలు ప్రగతికి మార్గాలు, భారతదేశ సాంకేతిక యుగం, ఈశాన్య భారతం తూర్పున ప్రవేశద్వారం, సాంస్కృతిక వారసత్వం మరియు అభివృద్ధి, పర్యావరణం మరియు సుస్థిరాభివృద్ధి వంటి పథకాలతో దేశంలోని ప్రజలను ఆదుకున్న ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ బూతు లెవెల్ లో మొక్కలు నాటడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని తెలియజేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయా సచివాలయాల్లో నాయకులు పాల్గొని తప్పనిసరిగా యోగా చేయాలని తెలియజేశారు. మండలంలో భారతీయ జనతా పార్టీ ను మరింతగా పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని నాయకులు అందరిని కోరారు. భారతీయ జనతా పార్టీ 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నాయకులందరూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బిల్లు పవన్ కుమార్, మాజీ అధ్యక్షులు కొండూరు రవీందర్ రాజు, ఆరు మూళ్ళ వరప్రసాద్, మాజీ సర్పంచ్ కోకొల్ల శేషయ్య, గోపాల్, మనోహరయ్య, శ్రీధర్ రెడ్డి అనీల్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి



## ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి డిమాండ్

కనిగిరి స్వర్ణసాగరం జూన్ 18

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనీ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి రాష్ట్ర ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు . కనిగిరి పొగాకు వేలం కేంద్రాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవర సుబ్బారెడ్డి నాయకులు బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఒక్కొక్క పొగాకు బ్యార్ని రైతుకు 6లక్షలకు పైగా పెట్టుబడులు అయ్యాయని, లో గ్రేడ్ పొగాకు కొ నుగోలు జరగటం లేదని, గ్రేడ్ 1 పొగాకు ధరలు కూడా అంతంత మాత్రం గానే ఉన్నాయని అన్నారు.ఎక్సైజ్ డ్యూటీ పేరుతో లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొందుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడంలో ఆసక్తి చూపటంలో విమర్శించారు. పొగాకు గిట్టుబాటు ధర కోరుతూ ఈనెల20 తేది ఉదయం10 గంటలకు ఒంగోలు మల్ల లింగం భవనంలో సదస్సు జరుగుతుంది అని,సదస్సుకు పొగాకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవర సుబ్బారెడ్డి మాట్లాడుతూ కులాలకు అతీతంగా రైతు ప్రతినిధులు ఉండాలని,రైతులు యూనియన్నా లేకపోతే పండించిన పంట ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు అమ్ముకోలేని పరిస్థితి తప్పదన్నారు.రైతులు ఐక్యతగా ఉండి సమస్యల కోసం పోరాడే రైతు సంఘాల నాయకులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి గుజ్జుల బాలిరెడ్డి, పి కొండయ్య, వాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐటియు సి నాయకులు ఖాసీం పీరా తదితరులు ఉన్నారు. అనంతరం వేలం కేంద్రం కార్య నిర్వహణ అధికారి కోటేశ్వరావును కలిసి పొగాకు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

# కనీస మౌలిక వసతులు కల్పించండి సారూ





కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 18

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని బొగ్గులగొంది కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో విపరీతంగా చిల్ల చెట్లు పెరిగిపోవడంతో ఇళ్లల్లోకి విష సర్పాలైన పాములు తేళ్లు వస్తున్నాయని పిల్లలను బయటికి పంపాలంటే భయంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజ్ కాలువలు మంచినీటి వసతి లేక ఇబ్బంది పడుతున్నామని మున్సిపల్ అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలని వారు కోరారు.

# సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనాలు చెల్లించాలి

## - చిత్తూరులో ధర్నా నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

చిత్తూరు, స్వర్ణ సాగరం, జూన్ 18

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు తమకు కనీస వేతనాలను చెల్లించాలని చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులు, సిబ్బంది బుధవారం ఉదయం చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి దర్గా సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది అసోసియేషన్ అధ్యక్షులు ఏం శరవణ విలేకరులతో మాట్లాడారు. తమ న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం సంఘం గౌరవాధ్యక్షులు గంజి రామమూర్తి ఆదేశాల మేరకు నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి వర్క్ ఇన్స్పెక్టర్లు, బోర్ ఆపరేటర్లు, ప్లంబర్లు, పిట్టర్లు, స్ట్రీట్ లైట్ మెకానిక్స్, వాటర్ మెకానిక్స్, సెక్యూరిటీ గార్డులు, వాటర్ ట్యాంక్ డ్రైవర్లు, మున్సిపల్ పార్కుల సంరక్షకులు తదితర కేటగిరీలకు చెందిన తమకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు కేవలం రూ 13,087 మాత్రమే జీతంగా చెల్లిస్తోందన్నారు. ఇది ఏమాత్రం సరిపోదని, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు నెలకు కనీస వేతనంగా రూ 30 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని, అదే క్రమంలో మిగిలిన ఉద్యోగులు, సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. దీంతో పాటు తమకు అమలు చేయకుండా నిలిపివేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, వితంతు పింఛన్లు, వికలాంగ పింఛన్లు తదితర లబ్ధిని తిరిగి వర్తింపజేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో యూనియన్ డి శివకుమార్, పి వెంకటేష్, కెఆర్ శివప్రసాద్, గోపాల్ ఆచారి, ప్రభు, టి గోపాల్, సునీల్ కుమార్, శంకర్ తో పాటు పెద్ద ఎత్తున ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అంజిమేడు అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం...





ఏర్పేడు -స్వర్ణసాగరం :-

ఏర్పేడు మండలం అంజిమేడు అంగన్వాడి కేంద్రంలో నూతనంగా అంగన్వాడి కేంద్రంలో ప్రవేశం పొందిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు .అంగన్వాడీ కేంద్రం టీచర్ స్వర్ణలత తల్లులందరిని పిలిపించి నూతనంగా అంగన్వాడి కేంద్రంలో చేరిన పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రంకు క్రమం తప్పకుండా పంపి ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ప్రగతి సిబ్బంది మురుగయ్య వెంకటేశు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమశాఖ ఏడీగా వినోద్





## - అభినందనలు తెలియజేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘాల నేతలు

చిత్తూరు, స్వర్ణ సాగరం,జూన్ 18

చిత్తూరు, తిరుపతి జిల్లాల విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ( ఏడి ) గా వినోద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధ వారం సాయంత్రం స్థానిక విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు చిత్తూరు, తిరుపతి జిల్లాల ఏడిగా పనిచేసిన వై. శ్రీనివాస్ కాకినాడ జిల్లా ఏడిగా బదిలీ అయ్యారు. ఈ క్రమంలో అనంతపురం ఏడిగా పనిచేస్తున్న వినోద్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సాధారణ బదిలీల కౌన్సెలింగ్ లో చిత్తూరుకు బదిలీ అయ్యారు. నూతన ఏడిగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ 1998 నుంచి చిత్తూరు విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా, 2019 లో పదోన్నతిపై సీనియర్ అసిస్టెంట్ గా అనంతపురం కార్యాలయంలో పనిచేశారు. అనంతరం పదోన్నతిపై సూపరింటెండెంట్ గా అనంతపురం నుంచి చిత్తూరుకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల పాటు సూపరింటెండెంట్ గా పనిచేసిన ఆయన అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతిపై తిరిగి అనంతపురంకు బదిలీ అయ్యారు. తాజాగా మరో సారి చిత్తూరుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వినోద్ విలేకరులతో మాట్లాడారు. తనకు చిత్తూరు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా, సూపరింటెండెంట్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఈ క్రమంలో అనేక మంది దివ్యాంగులు, బదిరిలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులకు తన వంతు సేవలు చేశానన్నారు. తాజాగా అసిస్టెంట్ డైరెక్టర్ గా మరోసారి చిత్తూరు, తిరుపతి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు, బదిరులు, వయోవృద్ధులకు సేవ చేసుకునే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఏడిగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ ను పర్సన్ విత్ డిజేబుల్డ్ ఫెడరేషన్ ( పిడబ్ల్యూడీఎఫ్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, విభిన్న ప్రతిభావంతులు, దివ్యాంగులు, బదిరుల విభాగం నిరుద్యోగ జేఏసీ ఉపాధ్యక్షులు చంద్ర, పిడబ్ల్యుడిఎఫ్ ప్రతినిధులు లీలాపతినాయుడు, సుమతి, కవిత, లక్ష్మి, ఏకాంబరం తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఏడిగా బాధ్యతలు స్వీకరించిన వినోద్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవిన్యూ అధికారి మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వృద్ధుల సంక్షేమ శాఖ జూనియర్ అసిస్టెంట్ శాంతి, క్లర్క్ కమ్ టైపిస్ట్ సోహైల్, సిఆర్ అండ్ ఎంఓ రాజశేఖర్ నాయుడు, కంప్యూటర్ ఆపరేటర్ ధనపాల్, ఆఫీస్ సబార్డినేట్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యం యాప్ పై అవగాహన







కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 18

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి డివిజన్ ఆర్.డి.ఒ కేశవ వర్ధన్ రెడ్డి,డి.ఎల్.డి.ఒ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ స్థాయిలో అధికారులకు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వల్నరబుల్ చిల్డ్రన్ గుర్తుంచుటకు రూపొందించిన యాప్ పై పవిత్ర ఫంక్షన్ హల్ నందు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బంగారు బాల్యం యాప్ గురించి జూమ్ ద్వారా మాట్లాడారు.వల్నరబుల్ చిల్డ్రన్స్ ను ఈ సర్వే ద్వారా గుర్తిస్తే వారికి ప్రభుత్వం ద్వారాగాని ప్రవేట్ ద్వారా పి 4 కార్యక్రమంలో వారికి అవసరమైన సహాయం చేయించి బాలల బంగారు భవిష్యత్ కు బాటలు వేయవచ్చునని అన్నారు.బాలలకు సహాయం చేయుటకు ఒక మంచి అవకాశం అని తెలిపారు.ఈ సర్వే సచివాలయం పరిధిలో ఎం ఎస్ కె లు చేయాలని అధికారులు పర్యేక్షించాలని సూచించారు. అనంతరం ప్రకాశం జిల్లా బంగారు బాల్యం నోడల్ అధికారి వి. గిరిధర్ శర్మ,జిల్లా నోడల్ ఎన్ జి ఒ సార్డ్స్ సంస్థ పి.డి సునీల్ కుమార్,యాప్ డెవలప్మెంట్ చేసిన ఐ టీ వింగ్ అధికారి నాగార్జున యాప్ పై అధికారులకు అవగాహన కలిగించారు.కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,ఐ సి డి ఎస్ పి.డి ఎస్. సువర్ణ,కనిగిరి ఎం ఆర్ ఒ ఎ.వి రవిశంకర్,ఎం పి డి ఒ ఒ. ప్రభాకర్ శర్మ,కనిగిరి డివిజన్ ఎం.పి.డి.ఒ లు,ఎం.ఈ. ఒ లు,ఐ.సి.డి.ఎస్ సి డి పి ఒ లు,సూపర్ వైజర్స్,మహిళా పోలీస్ లు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆండారెడ్డిపల్లి మాతమ్మ జాతరకు పదివేలు విరాళం అందించిన ఈశ్వర్ నాయుడు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 18

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని తగ్గువారిపల్లి పంచాయతీ ఆండారెడ్డిపల్లి గ్రామంలోని మాతమ్మ జాతరకు శ్రీ ఇండస్ట్రీస్ అధినేత ఈశ్వర్ నాయుడు బుధవారం పదివేలు రూపాయలు విరాళంగా అందించారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మాతమ్మ జాతరకు విరాళం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,బుజ్జి నాయుడు, నరేష్, పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లా ప్రజా రవాణాధికారిగా రాము



చిత్తూరు, స్వర్ణ సాగరం,జూన్ 18

చిత్తూరు జిల్లా ప్రజారవాణాధికారి ( డీపీటీవో ) గా పరగండ్ల రాము నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం చిత్తూరు కొత్త ఆర్టీసీ బస్టాండులోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నమయ్య జిల్లా ప్రజా రవాణాధికారిగా పనిచేస్తున్న తాను ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీల్లో చిత్తూరుకు బదిలీ అయినట్లు పేర్కొన్నారు. వాస్తవానికి కర్నూలు జిల్లాకు చెందిన తాను గతంలో చిత్తూరు జిల్లాకు చెందిన పలమనేరు ఆర్టీసీ డిపో మేనేజర్ గాను, చిత్తూరు ఆర్టీసీ డిపోలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ గా పనిచేసిన అనుభవం ఉందన్నారు. అన్నమయ్య జిల్లా డీపీటీవోగా పూర్తి అదనపు బాధ్యతలు కలిగిన తనకు చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలపై బాగా అవగాహన ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం రానున్న రోజుల్లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తామన్నారు. అందులో భాగంగా చిత్తూరు ఆర్టీసీ కొత్త బస్టాండ్ నుంచి బెంగళూరుతో పాటు, తిరువన్నామలై ( అరుణాచలం ) కు ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచుతామన్నారు. వేలూరు నుంచి తిరుమలకు నడుపుతున్న ఆర్టీసీ బస్సుల్లో చిత్తూరు ప్రయాణికులను అనుమతించకపోవడంపై స్పందిస్తూ డెడ్ కిలోమీటర్ల సమస్య కారణంగా అలా జరుగుతోందన్నారు. త్వరలోనే ఆ సమస్యను సైతం పరిష్కరింపజేస్తామని స్పష్టం చేశారు. అదే విధంగా జిల్లాలోని ఆయా ఆర్టీసీ బస్టాండ్లలో నెలకొన్న సమస్యలు, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది సమస్యలతో పాటు ప్రయాణికుల సమస్యలను సైతం పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులో జరిగిన అన్యాయంపై మాట్లాడుతూ .... తొలివిడతగా రాష్ట్రంలోని పలు పాత జిల్లాల కేంద్రాలకు ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించారని, రెండవ విడతలో చిత్తూరు జిల్లాకు సైతం ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా ఇది వరకు చిత్తూరు జిల్లా ప్రజా రవాణాధికారిగా పనిచేసిన జగదీష్ తిరుపతికి బదిలీ అయ్యారు. ఇదిలా ఉండగా జిల్లా ప్రజా రవాణాధికారిగా నియమితులైన రాముకు చిత్తూరు డిపిటిఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు.

# చిత్తూరు రూరల్ మండల తహసిల్దార్ గా జయప్రకాష్

చిత్తూరు,స్వర్ణసాగరం,జూన్ 18,



చిత్తూరు రూరల్ మండల తహసిల్దార్ గా జయప్రకాష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు చిత్తూరు రూరల్ మండల తహసిల్దార్ గా పనిచేసిన లోకేశ్వరి ఐరాల మండల తహసిల్దార్ గా బదిలీ అయ్యారు. ఈ క్రమంలో బాధ్యతలు స్వీకరించిన చిత్తూరు రూరల్ మండల నూతన తహసిల్దార్ జయప్రకాష్ మాట్లాడుతూ... చిత్తూరు రూరల్ మండల పరిధిలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా నూతన తాసిల్దార్ జయప్రకాష్ ను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్, చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# అండారెడ్డిపల్లి మాతమ్మ గంగమ్మ జాతరలో పాల్గొన్న లోకానాథనాయుడు





బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 18

బంగారుపాళ్యం మండల కేంద్రం లోని తగ్గువారిపల్లి గ్రామ పంచాయతీలోని అండారెడ్డిపల్లి,ఇందిరమ్మ కాలనిలో గంగజాతర సందర్భంగా తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకానాథనాయుడు గంగమ్మలను దర్శించుకుని పూజ కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథనాయుడుకు ఆండారెడ్డిపల్లి,ఇందరమ్మ కాలనివాసులు స్వాగతం పలికి శాలువతో సన్మానించి గంగమ్మ దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో షబీర్,తెజోరామ్, మహేష్,విజయ్,సోము,గిరి,మదన్,శివ,సాయి తేజ, రవి గ్రామస్థులు పాల్గొన్నారు

# పాటూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సన్మానం..

## ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయం...

కోవూరు, స్వర్ణ సాగరం, జూన్ 19:

మండలంలోని పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అంకితభావంతో సేవలందించి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు బుధవారం ఘనంగా వీడ్కోలు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపర్తి వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.

ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన పాలోజి వెంకటరమణ, సాధారణ బదిలీపై వెళ్లిన బీసీ, ఎస్ సీ, ఎస్ టి, మైనారిటీ, సెల్ రాష్ట్ర నాయకులు, ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరమణయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు, క్లస్టర్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు పర్వతరెడ్డి జనార్దన్ రెడ్డి, హిందీ పండితులు కోవూరు కాలేబు, ఆంగ్ల పండితులు మెట్టుకూరు భాగ్యలక్ష్మీ, జీవ శాస్త్ర సీనియర్ ఉపాధ్యాయుని విజయలక్ష్మి, తెలుగు పండితులు వెంకటేశ్వర్లు, తెలుగు పండితులు, యూపీహెచ్ఎం నావూరు రవిశంకర్, మరియు వసతి గృహ సంక్షేమాధికారి నాగరాజు గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని గణపర్తి వెంకటేశ్వర్లు నాయుడు తెలిపారు. ఇటువంటి ఉత్తమ ఉపాధ్యాయులు బదిలీ అవ్వటం నిజంగా పాఠశాలకు తీంని లోటు అన్నారు. పాటూరు కోవూరు మండలం పదో తంˇగతి ఉత్తీర్ణతా శాతంలో వరసగా ఐదు సంవత్సరాలు ప్రథమ స్థానంలో నిలవడానికి వీరు, పాఠశాలలోని మిగిలిన ఉపాధ్యాయుల అంకితభావమే కారణమని ఆయన అన్నారు. పిడి ఆధ్వర్యంలో జిల్లాలో వరుసగా రెండుసార్లు 'స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు'ను పాఠశాల సాధించిందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల ఉన్నతికి విశేష కృషి చేసిన ఈ ఉపాధ్యాయులను ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత యూపీహెచ్ఎం రమేష్ బాబు, ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు డాక్టర్ సయ్యద్ జుల్ఫికర్ అలీ అహ్మద్, గణిత శాస్త్ర సీనియర్ ఉపాధ్యాయులు మారెళ్ళ చంద్రమోహన్ , జీవశాస్త్ర సీనియర్ ఉపాధ్యాయిని మన్ని ఉమామహేశ్వరి, తెలుగు పండితులు, రాష్ట్ర నాయకులు పల్లి భాష, పిడి కృష్ణమోహన్, గణిత ఉపాధ్యాయిని అరుణ, ఆంగ్ల ఉపాధ్యాయిని కేశవ, హిందీ ఉపాధ్యాయిని సర్తజ్, జూనియర్ అసిస్టెంట్ శీనమ్మ, సి ఆర్ ఎం టి ఎం శ్రీని వాసులు, అటెండర్ భూదేవమ్మ, నరసమ్మ, విద్యార్థులు హాజరయ్యారు.



# దారి రాద్ధాంతం వెనుక దాగిన కుట్రలు





## గ్రామస్తుల మధ్య చిచ్చు పెడుతున్న పరిశ్రమ యాజమాన్యం?

## ఆత్మహత్య కైనా సిద్ధమే- పట్టా భూములను వదులుకోము.

పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 18.

పరిశ్రమ ప్రయోజనం కోసం పట్టా భూముల్లో తాత్కాలికంగా దారి ఇచ్చిన పాపానికి కొందరు స్థానికులు ఏకమై తమకు ఎలాంటి సంబంధం లేకపోయినా చేస్తున్న రాద్ధాంతం వెనుక ఎన్నో కుట్ర కోణాలు దాగి ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం ఒక వర్గానికి అండగా ఉంటూ గ్రామస్తుల మధ్య చిచ్చు పెడుతూ బహుళ ప్రయోజనం పొందేందుకు పాచికలు వేస్తుంది. మండలంలోని శిరసనంబేడు గ్రామం సర్వే నంబర్ 149/3లో 1.95 ఎకరాలు భూమి అదే గ్రామానికి చెందిన వేలూరు మురళీ కృష్ణారెడ్డి పేరుతో ఉంది. గత 15 ఏళ్ల కిందట గ్రామంలో ఉన్న స్టీల్ పరిశ్రమ వాహనాల రాకపోకల కోసం మానవతా దృక్పథంతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేసుకోవడానికి అనుమతించారు. ప్రస్తుతం కంపెనీ యాజమాన్యం పట్టా భూముల్లో గుట్టు చప్పుడు కాకుండా శాశ్వతంగా బీటీ రోడ్డు నిర్మించేందుకు చకచకా పనులు మొదలుపెట్టారు. సమాచారం అందుకున్న భూ యజమాని కుటుంబ సభ్యులు రోడ్డు పనులను అడ్డుకొని తమ భూముల్లో గోడ ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఈ విషయమై అదే గ్రామానికి చెందిన కొందరు రాద్ధాంతం చేస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ లోనూ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ ఫిర్యాదులు చేశారు. ఇక్కడ భూములకు ఫిర్యాదు చేసిన వారికి ఎలాంటి సంబంధం లేదని బాదిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. అయితే జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు బుధవారం మండల రెవెన్యూ అధికారులు దారికి అడ్డంగా నిర్మించిన గోడను తొలగించే ప్రయత్నం చేశారు. పట్టా భూములను కాపాడుకోవడం కోసం ఏర్పాటు చేసుకున్న గోడను తొలగిస్తే ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. సమాచారం అందుకున్న పలువురు సీనియర్ టిడిపి నాయకులు గ్రామానికి చేరుకుని పరిశీలించారు. అందరూ కలిసి సూళ్లూరుపేట ఆర్డీఓ, తిరుపతి జిల్లా కలెక్టర్కు గ్రామంలోని భూ సమస్యను విన్నవించారు. ఇక్కడ పట్టా భూములకు సంబంధం లేని వ్యక్తులు కొందరు పని కట్టుకొని చేస్తున్న రాద్ధాంతం వెనుక అనేక కుట్ర కోణాలు దాగి ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో శాంతియుతంగా మెలగాల్సిన గ్రామస్తులు కంపెనీ యాజమాన్యం అవసరాల కోసం పావులుగా మారడం బాధాకరమని కొందరు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి భూ యజమానులకు పరిహారం చెల్లించి రోడ్డు సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డిటి యువరాజ్, వీఆర్వో మోబినా, సర్వేయర్లు పూజిత సూర్య, నాయకులు రమేష్ నాయుడు, చైతన్య కృష్ణారెడ్డి, మోదు నాయుడు, కళ్యాణ్ రెడ్డి, హరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, రాకేష్ రెడ్డి, లోకేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆండారెడ్డిపల్లి మాతమ్మ జాతరకు పదివేలు విరాళం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 18

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీ ఆండారెడ్డిపల్లి గ్రామంలోని మాతమ్మ జాతరకు ఎన్ ఆర్ ఐ వల్లేరు కళ్యాణ్ బుధవారం పదివేలు రూపాయలు విరాళంగా ఇచ్చారు.ప్రతి సంవత్సరం ఇదేవిధంగా మాతమ్మ జాతరకు విరాళం అందిస్తామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో,బుజ్జి నాయుడు, నరేష్, పాల్గొన్నారు.

# గుంతూరు గ్రామ పంచాయతీ రైతులతో ఆర్డిఓ భవాని సమావేశం

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూన్ 18



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని గుంతూరు,తిమ్మేజిపల్లి గ్రామ పంచాయతీల లోని రైతులతో పలమనేరు ఆర్డీవో భవాని బుధవారం బంగారుపాళ్యం మండల తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు మండలంలోని రైతులు మామిడి పంటలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆమె రైతులతో ఆరా తీశారు. ఇలా రైతులు నష్టపోవడం ఎప్పుడు జరగలేదని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా 12 రూపాయలు నిర్దేశిత రేటు ప్రకటించిన కొంతమంది కలెక్టర్ ను బేఖాతరు చేస్తూ రైతులను మోసగిస్తూ వ్యాపారాలు సాగిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ నిర్దేశించిన రేటుకు రైతుల నుండి కొనుగోలు చేయాలని ఆమె పేర్కొన్నారు.కొన్నిచోట్ల రాంపులను పరిశీలించారు.రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# తల్లికి వందనం తో కుటుంబాల్లో ఆనందం



పోలవరం స్వర్ణ సాగరం

తల్లికి వందనం పథకం తో ప్రతి కుటుంబం లో పండగ వాతావరణం నెలకొందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు,బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పలు సమస్యలపై ప్రజల వద్ద నుండి ఎమ్మెల్యే అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడారు,తల్లి కి వందనం కి సంబంధించి తమ ఖాతాలో నగదు జమ అవ్వలేదనే ఫిర్యాదు అందుకున్న ఎమ్మెల్యే ఆ విష్యం లో దిగులు చెందొద్దన్నారు,సాంకేతిక లోపాలు అలాగే విద్యుత్ కి సంబందించిన కారణాలతో తల్లి కి వందనం వర్తించకపోతే వాటికి సంబంధిత ఆధారాలను సంబంధిత అధికారులకు సమర్పిస్తే పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు,కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా వారికి తల్లి కి వందనం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు,ప్రతి పక్షాలు అవి చూసి వార్వలేక ప్రజలను త్రప్పు ద్రోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు,నియోజకవర్గం లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.

# చెవిరెడ్డి అక్రమ అరెస్టు దుర్మార్గం -కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల

కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 18



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ శాసనసభ్యులు,ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో అన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. పాలన గాలికి వదిలి అక్రమ అరెస్టులు,అక్రమ కేసులు పెడుతూ రాజకీయ కక్ష తీర్చుకోవడం సిగ్గుచేటు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై రెడ్‌బుక్ కుట్రతో నమోదు చేసిన అక్రమ కేసును వేధింపులకు పాల్పడటమే లక్ష్యంగా కూటమి సర్కార్ అరాచకానికి తెగబడుతొందని అందుకోసం అబద్ధపు వాంగ్మూలాలు,తప్పుడు సాక్ష్యాలతో కుట్రకు తెరతీసిందన్నారు.ఆ కుట్రలో భాగంగా తాజాగా లుక్ అవుట్ నోటీసులు ఇచ్చి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని,ఆయన స్నేహితుడు వెంకటేశ్ నాయుడులను మంగళవారం బెంగళూరు విమానాశ్రయంలో ఏపీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు.అంతటితో ఆగకుండా ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డి, మరో నలుగురిపై కేసు నమోదు చేసింది.ఈ కేసులో మంగళవారం సాయంత్రం వరకు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన స్నేహితుడు వెంకటేశ్ నాయుడులను సిట్ నిందితులుగా చేర్చనేలేదు. కానీ,వారిపై గుట్టుచప్పుడు కాకుండా లుక్ అవుట్ నోటీసు జారీ చేసింది.నిందితులుగా చేర్చక పోయినా లుక్ అవుట్ నోటీసు జారీ చేయడం సిట్ బరితెగింపే అని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ఇంచార్జి దద్దాల నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అక్రమ అరెస్టును సంఘటితంగా ఎదుర్కొంటామని,ఆయనకు ఏ సంబంధం లేని లిక్కర్ స్కాంలో అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు.అక్రమ అరెస్టులతో చెవిరెడ్డి ని బయపెట్టలేరని,విద్యార్థి దశ నుండే ఉద్యమమే ఊపిరిగా పెట్టుకున్న నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారని కొనియాడారు.కూటమి ప్రభుత్వం ఏదో రూపంలో జైలుకు పంపాలనే దుర్బుద్ధితో రెడ్డ్ బుక్ కుట్ర ద్వారా మద్యం అక్రమ కేసులో అక్రమంగా ఇరికించి వేధింపులకు పాల్పడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం భాస్కర్ రెడ్డి గారిని అరెస్టు చేయడం అన్యాయం, దురదృష్టకరమని,ఇది ఎంత వరకు సమంజసం కాదన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారని కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కొనియాడారు.

# బిజెపి తోనే జాతీయ అభివృద్ధి





పెళ్లకూరు స్వర్ణసాగరం జూన్ 18.

మండలంలోని పాలచ్చురు గ్రామంలో బుధవారం వికసిత భారత్ అమృతకాలం సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత భారత్ సంకల్ప సభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేందర్ రెడ్డి, తిరుపతి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేష్ పాల్గొని పలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11సంవత్సరాల పాలన దేశానికి, వివిధ రంగాలలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మురళి, రమణ భరత్, పాపయ్య, వరలక్ష్మి, కవిత, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొరంపల్లి గ్రామపంచాయతీని సందర్శించిన డిస్టిక్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ రెడ్డి



ఐరాల ,జూన్ 18

మండలంలోని మొరంపల్లి గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును సందర్శించిన చిత్తూరు డిస్టిక్ కో ఆర్డినేటర్ హరి ప్రసాద్ రెడ్డి ఐరాల మండలంలోని మొరంపల్లి గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం సందర్శించి పలు సూచనలు తెలియజేయడమైనది అలాగే ప్రతిరోజు ఇంటింటి చెత్త సేకరణ మరియు రోడ్డు ఇరువైపులా పేడ దిబ్బలు చెత్త కుప్పలు లేకుండా చూసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శికి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి శ్యామల పంచాయతీ కార్యదర్శి మునేశ్వరి పాల్గొన్నారు.

# తీవ్రవాది చొరబడ్డాడని బెంబేలెత్తించిన మానసిక అనారోగ్య ఫోన్ కాల్

స్వర్ణ సాగరం,శ్రీహరికోట/సూళ్లూరుపేట జూన్ :





ఆదివారం 15వ తేదీన అర్ధరాత్రి అంతా గాఢ నిద్రలో ఉండగా సిఐఎస్ఎఫ్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంకు ఓ గుర్తుతెలియని ఫోన్ కాల్ తో చెన్నైలోని సిఐఎస్ఎఫ్ భద్రతా దళం కార్యాలయంలో బెంబేలెత్తింది.సదరు ఫోన్ కాల్ తో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ సిఎస్ఎఫ్ భద్రతా దళాలు సూళ్లూరుపేటలోని శ్రీహరికోట సిఐఎస్ఎఫ్ భద్రత దళాలను అప్రమత్తం చేసింది,అనునిత్యం డేగ కన్నుతో పహారా కాస్తున్న సిఐఎస్ఎఫ్ భద్రత దళాలతో పాటు రాష్ట్ర రక్షక బటులను సైతం రెండు రోజులపాటు కంటిపై కునుకు లేకుండా బెంబేలెత్తించిన విషయం విధితమే. అనునిత్యం శ్రీహరికోటలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు,సోదాలు,నిర్వహించిన అనంతరం లోపలికి అనుమతిస్తారు.ఓవైపు శ్రీహరికోటలోని అడవి అణువణువునా జల్లెడ పడుతూ,శ్రీహరికోట పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతిస్తూ మరోవైపు మెరైన్ సిబ్బంది సముద్రంలో తీర ప్రాంతంలో జల్లాడ పట్టారు ఎక్కడ ఎలాంటి అపరిచిత వ్యక్తుల సంచారం అనుమానస్పద కదలికలు కనబడకపోవడంతో అదివో ఫేక్ ఫోన్ కాల్ గా నిర్ధారించారు,అనంతరం ఆ ఫోన్ కాల్ పై దృష్టి సారించి ఎక్కడ నుంచి వచ్చింది ఎవరు చేశారు అంటూ ఆరా తీస్తున్న సిఐఎస్ఎఫ్ భద్రత దళాలకు సూళ్లూరుపేట పోలీసులను జోడించుకున్న సిఐఎస్ఎఫ్ భద్రత దళాలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి సదరు ఫోన్ కాల్ నెట్వర్క్ ఆధారితంగా కనుగొన్నారు.తమిళనాడు రాష్ట్రంలోని సేలం జిల్లాలోనీ కిచ్చిపాళ్యం నుంచి వచ్చినట్టు నిర్ధారించుకుని సేలం పోలీసులకు సమాచారం అందించి వివరాలు సేకరించవలసిందిగా కోరిన శ్రీహరికోట పోలీసులు.సదరు ఫోన్ కాల్ పై కేసు నమోదు చేసుకొని విచారణ నిమిత్తం శ్రీహరికోట నుంచి సేలంకు వెళ్లిన శ్రీహరికోట ఎస్సై శ్రీకాంత్ మరియు సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీకృష్ణలు సేలం జిల్లా కిచ్చిపాళ్యంకు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు.స్థానిక పోలీసుల సాయంతో సీఐ మురళీకృష్ణ ఎస్సై శ్రీకాంత్ లు సదరు వ్యక్తి ఇంటి వద్దకు చేరుకున్నారు.విజయ్ 43 గా గుర్తించి అతని ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి అతడు మానసిక అనారోగ్యగా నిర్ధారించుకున్నారు,అతనితో పాటు వృద్ధ దంపతులు తల్లిదండ్రులు అతడి వెంట ఉండటాన్ని గుర్తించారు.అతని తల్లిదండ్రుల సమక్షంలో మానసిక రోగి చేసిన ఫోన్ కాల్ ఆధారితంగా అతనిని అదుపులోకి తీసుకున్నారూ. ఫోన్ కాల్ తో దేశవ్యాప్తంగా భద్రతా దళాలను భయాందోళనకు గురిచేసిన బాలకృష్ణనే విజయ్ ను అదుపులోకి తీసుకున్న సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం మురళీకృష్ణ విచారణ నిమిత్తం శ్రీహరికోట పోలీస్ స్టేషన్ కు బుధవారం తీసుకొచ్చారు.అతనిపై కేసు నమోదు చేసి సూళ్లూరుపేటలోని ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ మ్యాజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (ఏ.జె.యం.ఎఫ్.సి) ఎదుట హాజరు పరిచి రిమాండ్కు తరలిస్తున్నట్లు వెల్లడించిన సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ.తమకు ప్రోత్సాహాన్ని అందించిన సేలం జిల్లా పోలీసులకు అభినందనీయమని పేర్కొన్నారు.